# అభివృద్ధికి పట్టం కట్టండి

• ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ • నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత పర్యటన • ఘనస్వాగతం పలికిన కాలనీల ప్రజలు



కావ్య అవెన్యూ కాలనీ, 2వ డివిజన్ ఏడీఆర్ అపార్ట్‌మెంట్‌లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



బీఆర్ఎస్‌లో చేరిన శ్రీనివాసనగర్ యువకులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్/జగద్గిరిగుట్ట, అక్టోబర్ 29 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. 1వ డివిజన్‌లోని ప్లెజెంట్ విల్లాస్, 2వ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీలోని గణపతి ఆలయం వద్ద, 17 డివిజన్ కౌసల్యకాలనీ,అమల్తాస్ ఎన్‌క్లేవ్, శ్రీసాయి కృష్ణజా హిల్స్‌లలో,18వ డివిజన్‌లోని కావ్య అవెన్యూ, సాయిఅనురాగ్‌కాలనీ, రేణుకాఎల్లమ్మ కాలనీ, శ్రీ హోమ్స్, 20వ డివిజన్‌లోని పూజితా ఎన్‌క్లేవ్, 25 ప్రగతినగర్ ఎన్‌టీఆర్ పార్కు, 26వ డివిజన్ ప్రగతినగర్‌లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ గత తొమ్మిది ఏండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాడని అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో విపక్షపార్టీలల్లో వణుకుమొదలైందన్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బీజేపీ,కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే దేశంలో ఏ నగరానికి దక్కని గుర్తింపు హైదరాబాద్‌కు దక్కిందన్నారు. ఫలితంగా బ్రాండ్‌వాల్యూ పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ సహకారంతో నిజాంపేట్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు వివిధ కాలనీల్లో మహిళలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, బీఆర్ఎస్ నిజాంపేట్ డివిజన్‌అధ్యక్షుడు రంగరాయప్రసాద్,సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, రవికాంత్,జగన్‌యాదవ్,చందు ముదిరాజు,కొలన్ సునీల్‌రెడ్డి, కార్పొరేటర్లు విజయలక్ష్మి, చిట్ల దివాకర్,ఆగంరాజు ముదిరాజు, కొలన్ వీరేందర్ రెడ్డి, బాలాజీనాయక్, మాధవి, వెంకటేశం, సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రాఘవేందర్ రావు, సురేశ్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతి, సయ్యద్ సలీం, వీరేశ్, జగదీష్‌యాదవ్, సబిత,రఫియా తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కౌలస్యకాలనీ వాసులు..**

నిజాంపేట్ 17వ డివిజన్ పరిధిలోని కౌసల్యకాలనీకి చెందిన వీఆర్ (ఫ్రాంటూన్ అపార్ట్‌మెంట్స్‌తో పాటు అమల్తా ఎవెన్యూ(అపార్ట్‌మెంట్)లకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే వివేకానంద్,మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజు, కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే**
*** బీఆర్ఎస్‌లో చేరిన శ్రీనివాసనగర్ యువత**

ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్ ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాసనగర్‌కు చెందిన పలువురు యువకులు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన మేలును యువత ప్రజలకు వివరించాలని సూచించారు. సయ్యద్‌ఆజం, నవీద్, జహంగీర్, ఫరీప్, అహ్మద్, షమీర్‌పాషా, రెహమాన్, శివ, శ్రీనివాస్ పార్టీలో చేరినవారిలో ఉన్నారు. డివిజన్ అధ్యక్షుడు రుద్రఅశోక్, సయ్యద్‌రషీద్, వెంకటేశ్వరటెంపుల్ ఛైర్మన్ వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ముమ్మరంగా బూత్ కమిటీ సమావేశాలు**

బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయి సమావేశాలు విస్తృతం చేస్తున్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్యనగర్‌లో శనివారం రాత్రి బూత్ కమిటీ సమావేశం జరిపారు. ఈసందర్భంగా పార్టీ మ్యానిఫెస్టో ప్రతులను పంచారు. సీయంగా కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావాలంటే కుత్బుల్లాపూర్‌నుంచి ఎమ్మెల్యే వివేకానంద్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో రుద్రఅశోక్, వేణుయాదవ్, మారయ్య, రషీద్, ఇందిరా గౌడ్, సోమయ్యనగర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

• ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,అక్టోబర్ 29 : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ కాలనీలు,బస్తీల ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు,సంక్షేమసంఘాల నేతలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన్ను కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీని కోరగా సానుకూలంగా స్పందించారు.

## రాజుకు ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు



సినీ నటుడు సుమన్ నుంచి అవార్డును అందుకుంటున్న లయన్ డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు

దుండిగల్, అక్టోబర్ 29: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌కు చెందిన లయన్ డాక్టర్ ఎంఆర్ఎస్ రాజుకు ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు దక్కింది. శనివారం రాత్రి నగరంలోని టీ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు సుమన్ డాక్టర్ రాజుకు ఈ అవార్డును అందజేశారు. ప్రగతినగర్ వాసులకు ఆయన గత కొన్నేండ్లుగా వైద్య సేవలు అందించడంతోపాటు వివిధ సమస్యల పట్ల స్పందించి అవసరమైన వారికి సహాయసహకారాలు అందిస్తూ వస్తున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉన్నా..: కౌన్సిలర్



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, అక్టోబర్ 29 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత,దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. వివిధ ప్రాంతాల ప్రజలు ఆదివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని పలువురు ఆయనకు వినతిపత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## కొంపల్లిలో ఫుట్‌పాత్ దుకాణాల తొలగింపు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 : కొంపల్లిలో జాతీయ రహదారి-44 ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న వ్యాపార దుకాణాలను అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు, కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ఆదివారం తొలగించారు. ప్రధాన రహదారి వెడల్పుతో పాటు వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగనున్నందున వ్యాపార సముదాయాలను తొలగించి సెంట్రల్ పార్క్‌లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ట్రాఫిక్ సీఐ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.

## కేపీ వివేకానంద్‌ను మరోసారి గెలిపించుకుంటాం

• ఎన్‌ఎల్‌బీ నగర్, పద్మశాలి బస్తీవాసుల ఏకగ్రీవ తీర్మానం

జీడిమెట్ల, అక్టోబర్ 29 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని చింతల్ డివిజన్ పరిధి ఎన్‌ఎల్‌బీ నగర్, పద్మశాలి బస్తీ వాసులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆదివారం ఎన్‌ఎల్‌బీనగర్, పద్మశాలి బస్తీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు తీర్మాన ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీ, కేపీ వెంకటేశ్, బస్వారాజు, ప్రభాకర్, రాజాబ్రహ్మం, నర్సయ్య, రాములుగౌడ్, బాలస్వామి, స్వర్ణలత,ప్రకాశ్, విజయలక్ష్మి, స్వప్న, చంద్రశేఖర్, గౌతమ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

## ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా కార్పొరేటర్ల ప్రచారం





బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌గౌడ్‌ను గెలిపించాలని ఆదివారం సూరారం డివిజన్ మార్కండేయనగర్‌లో కార్పొరేటర్ సత్యనారాయణ, గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లో కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, మహిళా నాయకురాలు హేమలతారెడ్డి, నేతలు సింగారం మల్లేశ్, సాయిబాబా, అజయ్‌గుప్తా, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు. - దుండిగల్, అక్టోబర్ 29

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 29 :విద్యార్థులు బాగా చదువుకోవడంతోపాటు జీవితంలో మెరుగ్గా రాణించడమే గురువులకు ఇచ్చే అసలైన గురుదక్షిణ అని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. జగద్గిరిగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2018-19 పదోత రగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. తమకు చదువు చెప్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాలనుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు సుధాకర్, ఇస్మాయిల్, రత్నం , శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్యనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 29 : డివిజన్‌లోని సోమయ్యనగర్‌లో ఆదివారం ఆశ్రయ్-ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చెవి సంబంధ వ్యాధులకు సిబ్బంది పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది భార్గవరావు, హరికృష్ణ, సంతోష్ స్థానిక నేతలు యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.